Phone : (O) 040-818911
(R) [redacted]

Regd. Under Public Societies Act.

# సహకార సంక్షేమ సమితి

## SAHAKARA SAMKSHEMA SAMITHI

( Co-operative Movement Welfare Council )

H.No. 1-10-134/11(3), Mayurmarg, Begumpet, Hyderabad - 500 016, Andhra Pradesh

తేది: 16-10-97.

శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు,
గౌరవ ముఖ్యమంత్రివర్యులు,
ఆంధ్రప్రదేశ్,
<u>హైదరాబాద్.</u>

ఆర్యా,

విషయము:- సహకార సంస్థలలో ''జన్మభూమి'' కార్యక్రమాల పరిపుష్టికి
సహకార సంక్షేమ సమితి వినతి - గురించి

-----

<u>అభినందనలు:</u>

తమరు వినూత్నమైన, ప్రజారంజకమైన ''జన్మభూమి'' కార్యక్రమము ప్రకటించి అమలు చేయుడు పట్ల ''సహకార సంక్షేమ సమితి'' హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నది. ఈ జన్మభూమి కార్యక్రమము ప్రజలు తమ ఆర్థిక, సాంఘిక అభివృద్ధిలో తామే చురుకుగా పాల్గొనేటట్లు చేయుడమే కాక, ఆలోచనాపరంగా ప్రతి పని పట్ల గౌరవ భావము కల్గించడము సాంఘిక సమానత్వము సాధించటానికి ఓ బృహత్ కార్యక్రమంగా ఉంది.

<u>పరిచయం:</u>

సహకార సంక్షేమ సమితి ప్రభుత్వేతర స్వచ్ఛంద సేవాసంస్థ. సహకార విధానం, సిద్ధాంతము ప్రచారము చేయుడం, సహకార సంస్థల/ సహకార ఉద్యమ సంరక్షణకు కృషిచేయుడం అనే ధ్యేయాలతో సహకార సంక్షేమ సమితి పనిచేస్తుంది.

ఈ ధ్యేయాలకు అనుగుణంగా, సహకార విధానం ప్రచారం కొరకు ''సహకార ప్రబోధిని'' అనే తెలుగుమాస పత్రికను మార్చి 1995 నుండి వెలువరిస్తున్నాము. మరియు సహకార సంస్థలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై, సెమినార్లు నిర్వహించాము. ఆయా సమస్యల పరిష్కారానికి సూచనలు చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములకు విన్నవించాము.

-2-

Scanned by CamScanner

<u>విషయము:</u> సహకార వ్యవస్థ ఉనికి.

భారత దేశములోని 65 శాతం గ్రామీణ కుటుంబాలు సహకార వ్యవస్థ పరిధిలో ఉండి ఆర్థిక, ఆర్థికేతర సేవలు పొందుచున్నారు. ఇంత పెద్ద నెట్ వర్కు గల వ్యవస్థ వేరొకటిలేదు. ఇది ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలకు వారధిగా ఉంది. ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందించే సువ్యవస్థ ఇది ఒక్కటే.

సహకా వ్యవస్థ ప్రతి రైతుకు, గ్రామీణ చేతి వృత్తిదారుల, బలహీన వర్గాల, ప్రజల వ్యక్తిగత ఆర్థికాభివృద్ధికి తోడ్పాటుతోపాటు సమాజాభివృద్ధికి ప్రాతినిధ్యం వహిస్తుంది. ప్రజా ప్రభుత్వాల ధ్యేయం కూడా అదే కాబట్టి ప్రభుత్వాలు సహకార వ్యవస్థ స్వయం సమృద్ధికి చేయూత, రక్షణ కల్పిస్తున్నాయి. ప్రజాప్రభుత్వానికి సహకార రరగంఅనివార్య ప్రధాన అంగం. ఇది వాహకముకాదు. ఇవి అవిభాజ్యము.

ఆంధ్రప్రదేశ్‌లో సహకార వ్యవస్థ ప్రధానంగా వ్యవసాయ పరపతి విధానములో అభివృద్ధి చెందింది. ఈ విధానములో ఇంచుమించు మొత్తం రైతాంగము, గ్రామీణ చేతి వృత్తి దారులు మరియు బలహీన వర్గాలు సభ్యులుగా ఉన్నారు. ఈ వ్యవస్థ ప్రాథమిక స్థాయిలో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లాస్థాయిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, జిల్లా మార్కెటింగ్ సంఘాలు, రాష్ట్రస్థాయిలో రాష్ట్ర సహకార బ్యాంకు, ''మార్క్‌ఫెడ్'' ఉండి వారి వ్యవసాయ పెట్టుబడి అవసరాలు, మార్కెటింగ్ అవసరాలు తీరుస్తున్నాయి.

ప్రాథమిక స్థాయిలో గల ప్రాథమిక సంఘాలు ఆర్థికంగా పటిష్టంగా ఉన్నపుడే జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి బ్యాంకులు స్వయం పోషకాలు అవుతాయి.

<u>సహకార సంస్థలలో ''జన్మభూమి'' కార్యక్రమాల పరిపుష్టికి సూచనలు.</u>

సహకార నాయకులతో, సహకారవేత్తలతో, సహకార అధికారులతో విస్తృతంగా చర్చి, వారి ఆలోచనలు, సూచనల ఆధారంగా సహకార సంస్థలలో జన్మభూమి కార్యక్రమాలు ఈ క్రింది విధంగా అమలు ద్వారా అధిక సంఖ్యలో పాలక వర్గాలను, సభ్యులను చురుకుగా పాల్గొనుటకు అవకాశము కలుగుతుంది. మరియు సహకార స్ఫూర్తి పరిడవిల్లుతుంది.

1. సభ్యుల విధులు, బాధ్యతలు తెలుపుతూ సహకార స్ఫూర్తి కలిగించే మౌలిక సహకార సాహిత్యం (బ్రోచరు / బుక్‌లెట్స్) అందచేయాలి. ప్రతి సహకార సంఘం ఈ కనీస ఖర్చును భరించ గలిగే స్థితిలో ఉన్నాయి.

2. అ) వ్యవసాయ ప్రాథమిక సంఘాల పాలక వర్గాలు డిపాజిట్లు సేకరించడానికి ప్రోత్సహించాలి. సరాసరి ప్రతి సంఘం, కనీసంగా 2-5 లక్షల వరకు డిపాజిట్లు సేకరించవచ్చు. ఈ డిపాజిట్లు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులలో డిపాజిట్ చేయబడతాయి. అన్ని జిల్లా కేంద్ర సహకార బ్యాంకులకు వాటి డిపాజిట్లకు ఇన్స్యూర్ చేయబడి, ఇన్స్యూరెన్స్ క్రెడిట్ గ్యారంటీ కూడ ఉంది. మరియు అన్ని వాణిజ్య బ్యాంకులకన్న ఒక శాతం అధిక వడ్డీ కూడా ఇస్తున్నాయి. ఈ రకంగా 4,600 ప్రాథమిక సంఘాల ద్వారా కనీసంగా 9,200 లక్షల డిపాజిట్లు సేకరించవచ్చు

-3-

ప్రాథమిక సంఘాలను, ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకులుగా మార్చుటకు 'నాబార్డ్' స్థాయిలో చర్యలు జరుగుతున్నాయి. తమిళనాడు, కేరళ లలో ఈ విధానము అమల్లోవుంది. ప్రాథమిక సంఘాలు బ్యాంకులుగా మారుటకు ఈ డిపాజిట్ సేకరణ ఓ ప్రాతిపదికగా ఉంటుందని, ప్రాథమిక సంఘాల పాలకవర్గాలకు, ఉద్యోగ వర్గాలకు తెలియచేయాలి. ఈ ఇది ఒక ప్రోత్సాహకరంగాఉంటుంది. మరియు డిపాజిట్ల సేకరణకు ప్రతి జిల్లాకు ప్రోత్సాహక పథకాలు ప్రకటించాలి.

ఆ) సుమారు 550 జిల్లా కేంద్ర సహకర బ్యాంకుల బ్రాంచీల ద్వారా, ఆ పట్టణకేంద్రాలలో వ్యాపార వర్గాలు, ఇతరుల ద్వారా, ప్రతి బ్రాంచి కనీసంగా 5 లక్షల రూపాయలు డిపాజిట్ సేకరణ లక్ష్యంగా నిర్ణయించి తద్వారా సుమారు రూ. 2,750 లక్షల రూపాయలు సేకరించవచ్చును. ఈ రెండు రకంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు మరియు జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల బ్రాంచీల ద్వారా కలిపి సుమారు రూ. 11,950 లక్షలు సేకరించవచ్చు.

ఇ) ఈ సేకరించిన మొత్తానికి ''నాబార్డ్'' సహాయం తీసుకొని ఎక్కువ వడ్డీ వచ్చే విధంగా వినిమయ ఋణాలు కాని, భూమి ఉండి అర్హత కలిగిన కొత్త సభ్యులకు ఋణాలు అందించే విధంగా లేదా ప్రాథమిక సంఘాలు, పరపతేతర వ్యాపారంని రూపొందించుకొనడానికి ఉపయోగించవచ్చు.

3. సహకార సంఘాలలో ఒక వారం 'జన్మభూమి సప్తాహం' నిర్వహించి ఆ వారములో పేరుకుపోయిన వాయిదా మీరిన బాకీల వసూలు ఆవశ్యకతను తెలియచేస్తూ, సమావేశాలు నిర్వహించాలి. చెల్లించగలిగే స్తోమత ఉన్న సభ్యుల వద్దకు పాలక వర్గాలు, సభ్యులు పోయి చెల్లించడానికి నచ్చచెప్పాలి.

4. సరాసరి 50 శాతం సంఘాలకు గోదాము సౌకర్యము ఉంది. ఇవి సద్వినియోగం చేసుకోవడానికి చర్యలు తీసుకోవాలి. ఇందులో భాగంగా వాటికి 'క్యాష్ క్రెడిట్' ఇచ్చి వ్యవసాయపనిముట్లు, ఎరువులు, క్రిమిసంహారక మందులు కొనుగోలుకు లేదా, ధాన్యం నిలవచేసుకొని వాటిమీద పరపతి ఇచ్చే విధంగా నైనా ఉపయోగించుకోవాలి.

5. గోదాము సౌకర్యము లేని సంఘాలకు, భూమితోపాటు, శ్రమదానము చేయు సంఘాలకు గోదాము నిర్మాణానికి ప్రభుత్వం జన్మభూమి క్రింద నిధులు కేటాయించాలి.

<u>కంట్రాక్టరు లేని వ్యవస్థ.</u>

ప్రతి గ్రామ పంచాయితి పరిధిలోని నిరుద్యోగ, వ్యవసాయ కూలీలతో లేబరు కాంట్రాక్టు లేదా స్వయం ఉపాధి సహకార సంఘాల ఏర్పాటుకు ప్రోత్సాహకము ఇవ్వాలి. యువకులే ఈ సహకార సంఘాలు ఏర్పరచుకొనే విధంగా ప్రచారము నిర్వహించాలి. ఆ సంఘాలు, గ్రామ పంచాయితీలోని, మండలములోని నిర్మాణ పనులు చేపట్టడం ద్వారా యువకులకు స్వయం ఉపాధి పొందడమే కాక తమరు ఆశిస్తున్న కంట్రాక్టర్లు లేని వ్యవస్థ ఏర్పాటుకు మార్గం సుగమము అవుతుంది.



Scanned by CamScanner

## జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా సందేశము.

నవంబరు 14 నుండి 20 వ తేది వరకు సహకార సంస్థలు 44వ జాతీయ సహకార వారోత్సవాలు జరుపుకోబోతున్నాయి. ఈ వారోత్సవాల సందర్భంగ ముఖ్యమంత్రి గాని, సహకార శాఖామంత్రిగాని 13 వ తేదిన సహకార వారోత్సవాలు విజయవంతానికి ఆకాంక్షిస్తూ, సందేశము ఇచ్చేవిధంగా చూడాలి. ఇది ఒక మంచి సంప్రదాయము నెలకొల్పుటకు వీలు కలుగుతుంది. ఇది సహకార నాయకులకు, సహకారవేత్తలకు ఉద్యోగవర్గానికి స్ఫూర్తిదాయకంగా ఉంటుంది.

తమరి క్రియాశీలక నాయకత్వంలో సహకార సంస్థలు, సహకార ఉద్యమం, స్వయంపోషకత్వం చెందుతున్నదని గట్టిగా విశ్వసిస్తున్నాము.

ధన్య వాదములతో,

సహకార ఉద్యమ సేవలో

(సంభారపు భీమయ్య)
కార్యదర్శి,
సహకార సంక్షేమ సమితి,
బేగంపేట, హైదరాబాదు.